

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 192 | పేజీలు 11 | వెల 4/- | గురువారం 10 జూలై 2025




# అమరావతిలో క్వాంటమ్

## - వర్క్‌షాప్‌కు మంత్రిమండలి ఆమోదం

- రూ.4,000 కోట్ల పెట్టుబడులు అంచనా
- హడ్కో రుణాలకు ప్రభుత్వ హామీ
- ఏపీ విమానాశ్రయాల అభివృద్ధికి రూ.1000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.10,000 కోట్లు సమీకరణకు గ్రీన్ సిగ్నల్
- నెలపాడు నివాస సముదాయానికి రూ.524.70 కోట్లు
- నక్కపల్లిలో డ్రగ్ పార్క్ కోసం అదనపు భూమి సేకరణ
- ఏపీ స్పేస్ పాలసీకి మంత్రివర్గ ఆమోదం
- గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుపై కీలక నిర్ణయం
- అమరావతిలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్
- అంతరిక్ష రంగంలో విద్యార్థులకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన కొలుసు పార్థసారథి






# ప్రజలే హృదయం..
# టెక్నాలజీ స్ఫూర్తి!

- ప్రజలకు సాంకేతిక సేవలు అందించడంలో ప్రభుత్వం ముందుంటుంది
- విద్య, వైద్యం, వ్యవసాయం.. భారం తగ్గించి నాణ్యత పెంచే టెక్నాలజీ ప్రాముఖ్యత
- రైతుల పంట సాగు నుంచి మార్కెటింగ్ వరకు టెక్ ఆధారిత సహాయం
- పేదలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదం
- గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సాంకేతికతతో సృజనాత్మక ప్రభుత్వ కార్యక్రమాలు
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీతో ఆంధ్రప్రదేశ్‌కు టెక్ రేవల్యూషన్
- 'గేట్స్ ఫౌండేషన్' కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

పిల్లల పురోగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం

# నేడు మెగా పీటీఎం - 2.0



# అమరావతిలో క్వాంటమ్

## వర్క్‌షాప్‌కు మంత్రిమండలి ఆమోదం




- రూ.4,000 కోట్ల పెట్టుబడులు అంచనా
- హడ్కో రుణాలకు ప్రభుత్వ హామీ
- ఏపీ విమానాశ్రయాల అభివృద్ధికి రూ.1000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.10,000 కోట్లు సమీకరణకు గ్రీన్ సిగ్నల్
- నెలపాడు నివాస సముదాయానికి రూ.524.70 కోట్లు
- నక్కపల్లిలో డ్రగ్ పార్క్ కోసం అదనపు భూమి సేకరణ
- ఏపీ స్పేస్ పాలసీకి మంత్రివర్గ ఆమోదం
- గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుపై కీలక నిర్ణయం
- అమరావతిలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్
- అంతరిక్ష రంగంలో విద్యార్థులకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన కొలుసు పార్థసారథి

**అమరావతి, జూలై 9(ఎల్లో సింగం):** ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, సరిహద్దుల విస్తరణ తదితర నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 27వ ఈ-కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వెల్లడించారు.

### అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్

ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటమ్ టెక్నాలజీలో అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్ర మంత్రివర్గం. అమరావతిలో 50 ఎకరాల్లో ప్రపంచ స్థాయి క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనిపై రూ.4000 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేసింది. 2026 జనవరి 1న దక్షిణాసియాలో మొట్టమొదటి క్వాంటమ్ సిస్టమ్‌గా ఇది అమలులోకి రానుంది.

### నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ విస్తరణ

అనకాపల్లి జిల్లాలో ప్రతిపాదిత బల్క్ డ్రగ్ పార్క్ విస్తరణకు సంబంధించి మంత్రివర్గం కీలక ఆమోదం తెలిపింది. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కోసం కేటాయించిన భూముల బదలీకి పరిహారంగా 790 ఎకరాలు అదనంగా సేకరించి, మొత్తం 2001.80 ఎకరాలను డ్రగ్ పార్క్‌కు బదలీ చేయనుంది. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు కూడా మంజూరైంది.

### రైతులకు మద్దతు ధరలు - మామిడి, కోకోకు సాయం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తోతాపూరి మామిడికి కిలోకు రూ.4 మద్దతు ధరగా ప్రభుత్వం రూ.260 కోట్లు మంజూరు చేసింది. మొత్తం 6.5 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి సేకరణ లక్ష్యంగా నిర్ణయించింది. అదే విధంగా, కోకో సాగుకు కూడా ప్రోత్సాహక ధరగా కిలోకు ?50 మంజూరు చేస్తూ రూ.14.88 కోట్ల నిధులను కేటాయించింది. రైతుల ఆర్థిక భద్రతకు ఇది గణనీయమైన చర్యగా మంత్రివర్గం పేర్కొంది.

### ఏపీ స్పేస్ పాలసీ 4.0 ఆమోదం

రాష్ట్రాన్ని అంతరిక్ష రంగంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఏపీ స్పేస్ పాలసీ 4.0కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్టార్టప్స్, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థల భాగస్వామ్యంతో స్పేస్ టెక్నాలజీ, ఉపగ్రహ అభివృద్ధి, వాణిజ్య స్పేస్ కార్యకలాపాల అభివృద్ధికి ఈ పాలసీ దోహదపడనుంది. లాంచ్‌ప్యాడ్లు, స్పేస్ పార్కులు, ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు.

### విమానాశ్రయాల అభివృద్ధికి భారీ నిధులు

కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, అమరావతి విమానాశ్రయాల అభివృద్ధికి ?1000 కోట్ల రుణానికి హడ్కో నుంచి ఆమోదం తెలిపింది కేబినెట్. అలాగే, ఏపీ విమానాశ్రయాభివృద్ధి కార్పొరేషన్‌కు షార్ట్‌ఫాల్ గ్యారంటీ అందించనుంది.

### ప్రాజెక్టులు - నీటిపారుదల, హౌసింగ్

నెల్లూరు జిల్లాలోని రాళ్లపాడు నీటిపారుదల ప్రాజెక్ట్ కుడి కాల్వ మరమ్మతులకు రూ.22.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. అమరావతిలో ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారులకు భవనాల నిర్మాణానికి రూ.524.70 కోట్లు మంజూరు చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

### జల జీవన్ మిషన్ - రూ.10,000 కోట్ల రుణం

పెరిగిన అవసరాల నిమిత్తం రాష్ట్ర మ్యాచింగ్ గ్రాంట్ కోసం రూ.10,000 కోట్ల రుణాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి సమీకరించేందుకు "ఆంధ్రప్రదేశ్ జల జీవన్ వాటర్ సప్లై కార్పొరేషన్" అనే సంస్థను స్థాపించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

### వాహన దారులకు శుభవార్త - గ్రీన్ ట్యాక్స్ తగ్గింపు

వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో విపరీతంగా పెంచిన గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కొత్తగా రూ.1,500 నుండి రూ.3,000 మధ్యగా పన్ను రేట్లను నిర్ణయించనుంది. దీని వల్ల 9.56 లక్షల మంది వాహనదారులకు ప్రయోజనం చేకూరనుంది.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# ప్రజలే హృదయం.. టెక్నాలజీ స్ఫూర్తి!

- ప్రజలకు సాంకేతిక సేవలు అందించడంలో ప్రభుత్వం ముందుంటుంది
- విద్య, వైద్యం, వ్యవసాయం.. భారం తగ్గించి నాణ్యత పెంచే టెక్నాలజీ ప్రాముఖ్యత
- రైతుల పంట సాగు నుంచి మార్కెటింగ్ వరకు టెక్ ఆధారిత సహాయం
- పేదలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా సమాజ అభివృద్ధికి దోహదం
- గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సాంకేతికతతో సృజనాత్మక ప్రభుత్వ కార్యక్రమాలు
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీతో ఆంధ్రప్రదేశ్‌కు టెక్ రేవల్యూషన్
- 'గేట్స్ ఫౌండేషన్' కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, జూలై 9(ఎల్లో సింగం):**

అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదేపదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో సీఎం చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్‌వంటి అంశాల్లో గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతివంటి అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు.

### టెక్నాలజీ కావాలి.. ప్రజలకు ఉపయోగపడాలి

"ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ ద్వారా చాలావరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం. అయితే ఆ టెక్నాలజీని ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15నాటికి.. దాదాపు 95నుంచి 97శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వస్తాయి. ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. బిల్ గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచవ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అలాగే టెక్నాలజీ పరంగా ఆయా అంశాల్లో ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యముంది. అందుకే వారితో కలిసి పని చేస్తున్నాం. అయితే ఆయా రంగాల్లో మనం అందిపుచ్చుకున్న సాంకేతికతను ప్రజలకు.. మరీ ముఖ్యంగా పేదలకు అందుబాటులోకి తేవాలి. టెక్నాలజీ ద్వారా ప్రజలు లాభం పొందాలి. అప్పుడే సాంకేతికతకు సార్థకత చేకూరుతుంది" అని చంద్రబాబు అన్నారు.

### విద్య, వైద్యం ప్రజలకు భారం కాకూడదు..

"వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రభుత్వం టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణముంది. ఈ రంగాలు ప్రజలు, పేదలకు అత్యంత అవసరమైనవి. రానురాను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారుతోంది. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలి. కొన్ని కొన్ని రోగాలకు కోట్లాది రూపాయల మేర డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే ఆరోగ్యరంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై దృష్టి పెట్టాం. ప్రతి ఆరు నెలలకోసారి ప్రజలకు రక్త పరీక్షలు చేపట్టాలి. రోగాలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా? అనేది ముందుగానే గుర్తించాలి. ఆ డేటా ఆధారంగా ప్రజలకు ముందుగానే ఆరోగ్య సలహాలు.. సూచనలు అందించేలా చూడాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా వారికి కావాల్సిన వైద్య సేవలు, సూచనలు అందించాలి. ప్రతి రోజూ వ్యాయామం, యోగావంటివి చేస్తే.. సగం రోగాలు తగ్గిపోతాయి. అలాగే మన ఆరోగ్య పద్దతులు మార్చుకుంటే రోగాలు దరిచేరవు. ఇక పుట్టిన పిల్లల్లో వైకల్యం మొదలుకుని.. పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా? అనే విషయాన్ని గుర్తించగలగాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నాం. ఎవరెవరికి ఏయే ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని.. వారిని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ మెడికల్ కన్సల్టేషన్ ఉండాలి. తక్కువ ఖర్చుతో వైద్యం అందాలి. ఇదంతా చేయాలంటే డేటా అవసరం. అది టెక్నాలజీతోనే సాధ్యం. ఆయుష్మాన్ భారత్ డేటా మిషనుతో మన దగ్గరున్న డేటాను అనుసంధానం చేసుకోవాలి. ఇక విద్యా ప్రమాణాలు మెరుగుపడాలన్న నేటితరంలో టెక్నాలజీ వినియోగం చాలా అవసరం. నాణ్యమైన విద్యను.. తక్కువ ఖర్చుతో పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఎలా అందించాలనే అంశాలను పరిశీలించాలి. ఇది టెక్నాలజీతో సులువవుతుంది. విద్యార్థులకు చక్కటి విద్యను అందించగలిగితే.. వారి భవిష్యత్తు అందంగా ఉంటుంది. పంటలు వేయడం మొదలుకుని.. పంట అమ్ముకునేంత వరకు రైతులు ఎలాంటి మెళుకువలు అనుసరించాలనే అంశంపై పక్కా సమాచారం అవసరం. భూసార పరీక్షలకు సంబంధించిన డేటా రైతులకు అందుబాటులో ఉంటే.. దానికి అనుగుణంగా సాగు చేస్తారు. ఏమైనా లోటుపాట్లుంటే సరిదిద్దుకుంటారు. అలాగే డిమాండుకు తగ్గట్టు ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. పండించిన పంటను మంచి ధరకు వచ్చేలా చూడాలి. ఇలా రైతుకు ప్రతి అడుగులోనూ టెక్నాలజీ అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది" అని ముఖ్యమంత్రి సూచించారు.

### ప్రజలకూ కెపాసిటీ బిల్డింగ్ అవసరమే..

"ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగులో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉంది. రాబోయే కాలంలో మరింత మెరుగ్గా ఉంటాం. కెపాసిటీ బిల్డింగ్ అనేది ఉద్యోగులకే కాకుండా.. ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తాం. ఇప్పుడు ప్రతిదీ ఆన్‌లైన్‌లోనే ఉంది. ఫైళ్ల క్లియరెన్సు కూడా ఆన్‌లైన్‌లోనే చేస్తున్నాం. మెడికల్ ఎక్విప్‌మెంట్ తయారీ చేసే మెడ్ టెక్ జోన్ ఏపీలోనే ఉంది. ఇలాంటివి వేరే రాష్ట్రాల్లో లేవు. మెడ్ టెక్ జోన్‌కు మరింత టెక్నాలజీ హంగులద్దడం ద్వారా మరింత ముందుకు తీసుకెళ్లాలి. అమరావతిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం. ఈ యూనివర్శిటీ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు రావాలి. దీనికి బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారం ఆశిస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో ఈ తరహా భేటీ ప్రతి రెండు నెలలకోసారి నిర్వహించుకుందామని ముఖ్యమంత్రి చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, బిల్ గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

---

### పిల్లల పురోగతికి తల్లిదండ్రుల భాగస్వామ్యం

# నేడే మెగా పీటీఎం - 2.0

- రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 61 వేల పాఠశాలల్లో పీటీఎం వేడుక
- విద్యార్థుల పురోగతి కార్డులను తల్లిదండ్రులకు ప్రభుత్వ పంపిణీ
- విద్యా మౌలిక సదుపాయాలపై చర్చకు ప్రభుత్వ వేదిక
- పురోగతిపై చర్చ, సమస్యలపై సమీక్షకు తల్లిదండ్రులు.. ఉపాధ్యాయుల ముఖాముఖి
- పాఠశాలల్లో పారదర్శకతకు పెద్ద పీట వేసిన ప్రభుత్వం
- పిల్లల చదువు, ప్రవర్తనపై తల్లిదండ్రులకు ప్రత్యక్ష అవగాహన
- పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువులో సమావేశానికి హాజరు కానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**అమరావతి, జూలై 9(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకుంచేందుకు సిద్ధమైంది. ప్రభుత్వం గురువారం ఒకే రోజున 2 కోట్ల మందితో రెండో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (మెగా పేటీఎం) నిర్వహించనుంది. విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు... ఇలా అందరినీ ఒకచోటుకు ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో కార్యక్రమం. పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో గురువారం జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. విద్యార్థులు. వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడనున్నారు.

### 61 వేల విద్యాసంస్థలు.. 2 కోట్లమంది భాగస్వాములు

రేష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0ను ఒక ఉత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 74.96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు 1,49,92,456 మంది తల్లిదండ్రులు, దాతలు ఈ వేడుకలో పాల్గొను న్నారు. మొత్తంగా 2.28కోట్ల మంది ఈ కార్యక్రమం లో భాగస్వాములు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం సరికొత్త రికార్డు సృష్టించనుంది. ఇక ప్రతీ ఏడాది తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశాన్ని పీటీఎం పేరిట ప్రభుత్వం నిర్వహించనుంది. కార్పొరేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన ఈ పేరెంట్ టీచర్ మీటింగ్స్‌ను ప్రభుత్వ అధీనంలో నడిచే పాఠశాలల్లో సైతం నిర్వహించాలని మంత్రి నారా లోకేష్ సంకల్పించారు. ఈ మేరకు వరుసగా రెండో ఏడాది కూడా పండుగ వాతావరణంలో విద్యార్థుల తల్లితండ్రులు. ఉపాధ్యాయులు, ఇతర భాగస్వాములతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

### తల్లిదండ్రులకు పురోగతి కార్డుల అందజేత

తమ పిల్లలు చదువులో ఎంత పురోగతి సాధిస్తు న్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది. సామాజిక సమస్య లపై అవగాహన చేసుకుంటున్నారా అనే అంశాలపై తల్లిదండ్రులు నేరుగా తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది. అంతేకాదు... విద్యా ర్థుల చదువులకు సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించనుంది. తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలను, సూచనల ను ఈ వేదిక ద్వారా ప్రభుత్వంతో పంచుకోవచ్చు. పాఠశాల విద్యలో పనితీరు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై చర్చించుకునే సదవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది.

# ధాన్యం రైతులకు శుభవార్త

**-బకాయి ధాన్యం నగదు చెల్లింపులకు పౌరసరఫరాల సంస్థకు 1000 కోట్లు విడుదల**

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి**



అమరావతిఎల్లో సింగం ప్రతినిధి :
రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం కు సంబంధించి 24 గంటల్లోనే నగదును రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. గత రబీ 2024-25 సీజన్ లో రైతుల నుండి సేకరించిన వరి ధాన్యం బకాయి చెల్లింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పౌర సరఫరాల సంస్థకు 1000 కోట్ల రూపాయలు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (%చీజణజ%) నుండి ఏపి మార్క్‌ఫెడ్ కు రూ.1000 కోట్లు రుణం అనుమతి పొందామని, ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా ఏపి మార్క్‌ఫెడ్ నుండి సదరు రూ.1000 కోట్ల నగదును పౌర సరఫరాల సంస్థకు బదిలీ అయ్యాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ కు ఇప్పటికే ఉన్నటువంటి రూ.6,700 కోట్ల రుణానికి అదనంగా రూ.1,000 కోట్ల రుణాన్ని పొందామని తెలిపారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నగదు చెల్లింపులు రైతులకు వెనువెంటనే చేయబడతాయని మంత్రి అచ్చెన్నాయుడు గారు వెల్లడించారు.

# పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్

## ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ వెల్లడి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :
నాణ్యమైన ఆహారం తో నిరుపేదల ఆకలి ని తీర్చేందుకే అన్న క్యాంటీన్లు వెలిసా యని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద గల అన్న క్యాంటీన్ ను కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి, అక్కడి పరిసరాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఒక సామాన్యుని మాదిరిగా లైనులో నిల్చొని స్వయంగా టోకెన్ తీసుకొని, అన్న క్యాంటీన్ లో తయారైన ఆహారాన్ని రుచి చూసారు. ఈ క్రమంలో అక్కడికి విచ్చేసిన పేదలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, ఆహారం నాణ్యత, పరిసరాల పరిశు భ్రత పట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం ఐదు రూపాయలకే ప్రభుత్వం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. పేదల కడుపు నింపేందుకు నాణ్యమైన ఆహారాన్ని ప్రభుత్వం మూడు పూటల అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో పార్వతీపురం, పాలకొండ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయని, ఒక రోజుకు ఒక వ్యక్తికి ఆహారం అందించడానికి రూ.90లు ఖర్చు కాగా, పేదల కొరకు కేవలం రూ.15లకే ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రాయితీ ఇస్తున్నట్లు కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ వివరించారు. పేదల కోసం ఏర్పాటైన అన్న క్యాంటీన్లను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, అన్న క్యాంటిన్ ఆహారం పట్ల కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ పర్యటనలో పురపాలక కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం - అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా కమిటీ




అవనిగడ్డ. జులై 9::ఎల్లో సింగం న్యూస్
కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారిపై నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అతడిని అరెస్టు చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం అవనిగడ్డ లోని నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ అధ్యక్షతన ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రజాసేవకు అంకితమైన నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం ఒక బాధ్యతారాహిత్య చర్యఅని ప్రజాస్వామ్య విలువలపై దాడి అని మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి వారిని క్షమించరాదని అన్నారు.వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు తన రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, పారదర్శకత మరియు నైతికతకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా సేవలం దిస్తున్నారని అలాంటి నాయకురాలి పై అసత్య ప్రచారాలు చేయడం కేవలం రాజకీయ స్వార్థానికి పాల్పడే వారు చేసే పనిగా మేము భావిస్తున్నామని ఈ విషయంలో ప్రసన్న రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, ప్రజల సమక్షంలో క్షమాపణ చెప్పాలని తెలుగు మహిళలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ దుర్గ గుడి బోర్డు సభ్యురాలు విశ్వనాథపల్లి పాప,అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ,ఆకుల సీతా మహాలక్ష్మి,అన్నపూర్ణమ్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

## ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:
కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ కురు పాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం జియమ్మ వలస మండలం బిజె పిపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించి న బాలికల వసతి గృహ భవనాన్ని ఎమ్మెల్యే జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహంలో ఉండి చదువుకోవాలి అనుకున్న బాలికలకు ఇది మంచి అవకాశం అని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చదువుకు అధిక ప్రాధాన్యత ఇ స్తూ విప్లవాత్మక మార్పులు తీసుకు వ స్తుందని ఆమె తెలి పారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరి చర్ల వీరేశ్ చంద్రదేవ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, జియమ్మవలస వలస ఎంపీపీ బొంగు సురేష్,ఎంపీడీవో కర్రి ధర్మారావు, ఉపాధ్యా యులు,కూటమి నా యకులు,కార్యకర్త లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# కైకలూరు రైల్వే స్టేషన్ లో నరసాపురం నుండి తిరువన్నామలై (అరుణాచలం) ప్రత్యేక రైలు





కైకలూరుజులై 9::ఎల్లో సింగం న్యూస్
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు రైల్వే స్టేషన్ లో " నరసాపురం నుండి తిరువన్నామలై (అరుణాచలం) ప్రత్యేక రైలు ప్రతి బుధవారం కైకలూరు లో మధ్యాహ్నం 2 గంటలకు 38 నిమిషాలకు వెళ్ళె రైలుకు స్వాగతం పలికి పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,డి.సి ఛైర్మన్ పొత్తూరి వాసురాజు,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,డి.సి ఛైర్మన్ పొత్తూరి వాసురాజు,మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు మంగినేని రామకృష్ణ,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల బిజేపి అధ్యక్షులు బోడావుల జగదీష్,పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, మైనారిటీ నాయకులు యమ్.డి ఉస్మాన్,దైతగుంజ రామస్వామి,సమయం ఏసుబాబు,గరికిపాటి రాంబాబు,భాషా, పుప్పాల సూర్యప్రకాశరావు,అన్నం రాంబాబు, కొణిజేటి శ్రీనివాసరావు మరియు షిర్డీ సాయిబాబా మందిరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "రక్తదానం మహా దానం"




మచిలీపట్నం, జులై 9::ఎల్లో సింగం న్యూస్

పక్కవాడికి సహాయం చేస్తే మన పని ఎక్కడ ఆగిపోతుందో అని అనుకునే ఈరోజుల్లో ఒక మహిళకు రక్తం కావాలి అని తెలియగానే అంజి నేను ఇస్తాను అంటూ మచిలీపట్నం వెళ్లి రక్తదానం ఇవ్వడమైనది కూచిపూడి శ్రీదేవి హాస్పిటల్ లో సర్జరీ కోసం వచ్చిన నాగ సీత అనే మహిళకు అత్యవసరంగా %ాంంజు% బ్లడ్ కావాలని మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ ను అడుగగా, వెంటనే స్పందించిన గ్రూపు సభ్యులు అంజి మచిలీపట్నం బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశారు.. రక్తదానం చేయడం ఇది 8వ సారి ...రోగి బంధువులు అంజి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు "రక్తదానం మహా దానం""అత్యవసర సమయాలలో రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి"

## సీఐటీయూ ఆధ్వర్యంలో బహిరంగ ర్యాలీ



విజయనగరం, 09 ఎల్లోసింగం ప్రతినిధి

విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజక వర్గం హెడ్ కోర్టర్ లో దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా చీపురుపల్లి హెడ్ క్వార్టర్ లో సిఐటియు రాష్ట్ర నాయకుడు అంబళ్ళు గౌరి నాయుడు గుర్ల మండల ఫీల్డ్ అసిస్టెంట్ లు అధ్యక్షుడు తలే నారాయణప్పుడు డిపార్ట్మెంట్ లు నాయకత్వంలో అంగన్వాడి కార్యకర్తలు. ఆశ వర్కర్లు. ఫీల్డ్ అసిస్టెంట్ లో స్లీపర్ లు లో కనీస వేతనం ప్రభుత్వాలు చెల్లించాలని చట్టరీత్యా ప్రతి వ్యక్తికి జీవించే హక్కుల భాగస్వామ్యంగా కనీస వేతనం ప్రభుత్వాలు చెల్లించాలని. లేనిపక్షంలో ప్రజల జీవన విధానం కుంటిపడుతుందని. అలాగే దేశ జాతీయ ఆదాయం తలసరి ఆ దాయంలలో తారతమ్యాలు సంభవిస్తాయని.ఇటువంటి పరిస్థితులను మెరిగిపరచడం యొక్క ఉద్దేశ్యమే మా సీఐటీయూ యొక్క లక్ష్యం అని బడుగు బలహీన వర్గాల వైపు పోరాటం చేయడమే మా అంతిమ ధ్యేయమని ప్రజలకు కనీస వేతనం చెల్లించే విషయంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని. సిరి ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సీఐటీయూ నాయకులు అంబల్లు గౌరి నాయుడు అన్నారు.దేశ జాతీయ ఆదాయం తలసరి ఆ దాయంలలో తారతమ్యాలు సంభవిస్తాయని.ఇటువంటి పరిస్థితులను మెరిగిపరచడం యొక్క ఉద్దేశ్యమే మా సీఐటీయూ యొక్క లక్ష్యం అని బడుగు బలహీన వర్గాల వైపు పోరాటం చేయడమే మా అంతిమ ధ్యేయమని ప్రజలకు కనీస వేతనం చెల్లించే విషయంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని. సిరి ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సీఐటీయూ నాయకులు అంబల్లు గౌరి నాయడు అన్నారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ ల గుర్ల మండలం అధ్యక్షులు తలే నారాయణ అప్పుడు మాట్లాడు తూ. రాష్ట్ర వ్యాప్తంగా మా ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు 26000 రూపాయలు కి పెంచాలి. రెన్యూవల్ విధానం రద్దు చేయాలి. ఫీల్డ్ అసిస్టెంట్ లు ను రెగ్యులర్ చేయాలి. అలాగే మండలం నుండి మండలం నకు బదిలీ చేయాలి. వారి డిమాండ్ లును. వెల్లబుచ్చారు.జీతాలు చెల్లింపు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని. పెంచిన జీతం తో పాటు ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించే వరకు మా నిరసన లు మేము ఆపమని వారన్నారు. పభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని. పెంచిన జీతం తో పాటు ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించే వరకు మా నిరసన లు మేము ఆపమని వారన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల ఉద్యోగ నాయకులు కార్యకర్తలు ఆశ వర్కర్లు నాయకులు. అంగనవాడి కార్యకర్తల వారి యొక్క నాయకులురాలు సమ్మెలో పాల్గొనే సమ్మెను విజయవంతం చేశారు

# పక్కాగా మెగా పీటిఎం ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురు వారం జరగనున్న మెగా పేరెంట్ టీచర్స్ మీట్ 2.0ను పక్కా గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మండల విద్యాశాఖాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులను ఆదేశించారు. మెగా పీటిఎం ఏర్పాట్ల పర్యవేక్షణలో భాగంగా గరుగుబిల్లి మండలం ఉల్లిభద్రలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం స్నేహపూర్వకంగా జరగాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తో సమావేశం నిర్వహించేందుకు గదులను సిద్ధం చేసుకోవాలని, పీటిఎం జరిగినట్లుగా వీడియోను చిత్రీకరించాలని పేర్కొన్నారు. వాటితో పాటు ఫోటో గ్యాలరీ, తల్లిదండ్రులతో ఆటల పోటీలను నిర్వహించాలని, సమావేశానికి హాజరయ్యే తల్లిదండ్రులు, ప్రముఖులు, విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పాఠశాలలోకి ప్రవేశానికి ముందు అందమైన ముఖద్వారాన్ని ఏర్పాటు చేయాలని, పరిసరాలను , ప్రాంగణాన్ని పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. తొలుత పీటిఎం ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆయన పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, వంట గది తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులతో ముచ్చటించి, ఒక విద్యార్థి పుట్టిన రోజు కావడంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించిన ఆయన విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలని, ఈ ఏడాది పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడాలని, విద్యార్థుల ప్రోగ్రెస్ ఇంకా పెరగాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ పర్యటనలో మండల విద్య శాఖాధికారి ఎస్.సింహాచలం, ప్రధాన ఉపాధ్యాయు లు పి.సిహెచ్. శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలించపోతే ఎన్నికల్లో పోటీ చేయనన్నావ్

**-మరి సిగ్గులేకుండా ఎలా పోటీ చేశావ్.. మాజీ ఎమ్మెల్యే అనంతకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశ్న**

**-నారాయణపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**



అనంతపురం ఎల్లోసింగం ప్రతినిధి

అనంతపురం నగరంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన అనంత వెంకట్రామిరెడ్డి గత ఎన్నికల్లో ఎందుకు పోటీ చేశారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నించారు. అర్బన్ నియోజకవర్గంలోని నారాయణపురం పంచాయతీలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యేకు మంచి స్పందన కనిపించింది. ముఖ్యంగా సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చామని దగ్గుపాటి అన్నారు. అంతే కాకుండా రాష్ట్రానికి ముఖ్యమైన చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఇప్పటికి 8.50 లక్షలు ఉద్యోగాలు కూడా వచ్చాయన్నారు. గత ఎన్నికల ముందు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈసారి డంపింగ్ యార్డ్ తరలించకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని సవాల్ చేశారని అయితే సిగ్గు లేకుండా మళ్లీ ఎన్నికల్లో పోటీ చేశారన్నారు. అంత పెద్ద మనిషి మాట ఇచ్చి తప్పారని విమర్శలు చేశారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ పూర్తి స్థాయిలో తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, 80 కోట్లతో నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మిస్తామన్నారు. నారాయణపురం పంచాయతీలోని ఈ ఏడాదిలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. 6 కోట్లతో ఇప్పటికే సిసి రోడ్లు వేశామని, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మరో రెండు కోట్ల రూపాయల పనులు చేపట్టినట్లు వివరించారు. నారాయణపురం పంచాయతీలో తాగునీటి సమస్యను తీర్చేందుకు పీఏబీఆర్ నుంచి ప్రత్యేకంగా పైప్ లైన్ వేసినట్లు చెప్పారు. అది కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఏడాది కాలంలోనే ఇంత అభివృద్ధి చేసామని.. కచ్చితంగా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేస్తారన్నారు. పదేళ్ల పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుందని.. ఏపీ నెంబర్ వన్ గా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని అది చేసి చూపిస్తారని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి నాయకులు అడపాల రఘు, బాలా, ఈశ్వరయ్య, వడ్డే హరి, వెంకట లక్ష్మీ, వరాలమ్మ, హాజీ, నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, జయరాం నాయక్, పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

## ఇంటింటికి తెలుగుదేశం సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి మండలంలోని గొర్లె సీతారాంపురం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే బేబినాయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు ఎమ్మెల్యే బేబినాయన వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే బేబినాయన మాట్లాడుతూ ఎన్ని కల సమయంలో తమ పార్టీ ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేర్చుతుం దన్నారు,మహిళలకు ఉచి త బస్సు ప్రయాణం మరియు దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు కూ డా త్వరలోనే అంది స్తామని ఎమ్మెల్యే బేబినాయన ఆ గ్రా మ ప్రజలకు తెలియ జేశారు.ఈ కార్యక్ర మంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, గ్రామ సర్పంచ్ గొర్లె ఈశ్వర ప్రసాద్, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, గున్నతోటవలస సర్పంచ్ సింగనపల్లి ఈశ్వరరావు, మెట్టవలస సర్పంచ్ పువ్వల మాధవ, క్లస్టర్ ఇన్ ఛార్జ్ లు, బూత్ ఇన్ ఛార్జ్ లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్ర స్థాయిలో ఆగ్రహం

**- చంద్రబాబు సాఫ్ట్ కార్నర్ వలనే మీరు రెచ్చిపోతున్నారన్న దగ్గుపాటి**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు పర్మిషన్ ఇస్తే పరిస్థితి వేరేలా ఉంటుంది**



అనంతపురంఎల్లో సింగం ప్రతినిధి జులై 9 :-

ముఖ్యమంత్రి చంద్రబాబు సాఫ్ట్ కార్నర్ తో ఉండటం వల్ల వైసీపీ నాయకులు రెచ్చిపోతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మహిళా ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యల మీద ఆయన తీవ్రంగా స్పందించారు. వైసిపి నాయకులు గతంలో ఎలా మాట్లాడారో ఇప్పుడు అలానే మాట్లాడుతున్నారన్నారు. కేవలం మా నాయకుడి సాఫ్ట్ కార్నర్ వల్లనే రెచ్చిపోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు కక్షలు కార్పన్యాలకు వెళ్ళవద్దని మమ్మల్ని ఆపుతున్నారన్నారు. మాకు చీము, నెత్తురు ఉందని మాకు ఒకసారి పర్మిషన్ ఇస్తే పరిస్థితి వేరేలా ఉంటుందన్నారు. వారి నాయకుడు ఎలా ప్రవర్తిస్తారో ఆ పార్టీ నాయకులు కూడా అలాగే ఉంటున్నారని వారి తీరు మారకపోతే కచ్చితంగా ప్రజలతో పాటు తాము కూడా బుద్ధి చెప్పాల్సి ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు.

# కేజీబీవీ పాఠశాలలో అర్ధరాత్రి అగ్నిప్రమాదం

**-15 రోజుల వ్యవధిలో అగ్నిప్రమాదం సంభవించడంతో ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు**

**- షార్ట్ సర్క్యూట్ కాదంటున్న జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్**

**-షార్ట్ సర్క్యూట్ కాకపోతే అగ్నిప్రమాదం ఎలా సంభవించిందని తలెత్తుతున్న ప్రశ్న**





కొత్తవలస ఎల్లో సింగం ప్రతినిధి జులై 9 :-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం అద్దూరిపాని వాళ్ళ వద్ద గల కేజీబీవీ పాఠశాలలో 15 రోజుల వ్యవధిలోనే రెండు మార్లు అగ్ని ప్రమాదం సంభవించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గత నెల 25వ తారీఖున జరిగిన అగ్ని ప్రమాద సంఘటన మారవకముందే మరో మారు మంగళవారం రాత్రి 8:30 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరగటం ఆందోళన కలిగిస్తుంది ఆ సమయంలో తరగతి గదిలో ఎవరూ లేకపోవడం విద్యార్థులు ఆరు బయట స్టడీ అవర్స్ లో ఉండటం ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని కానీ విద్యార్థుల గుండెల్లో మాత్రం అగ్ని ప్రమాద సంఘటన మాత్రం వారి మదిలో ఉండిపోతుందని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నా మరోపక్క ఈ పాఠశాలలో పిల్లలు చదివి భవిష్యత్తు బాగుంటాదని అనుకున్నాం తప్ప ఇలా వరుస అగ్ని ప్రమాదాలు జరుగుతుంటే మా పిల్లల భవిష్యత్తుపై ఈ ప్రభావం కనిపించే అవకాశం ఉందని పిల్లలను ఉంచాలా లేకపోతే వేరే ప్రాంతాలకు తీసుకువెళ్లాల అని ఆలోచనలో పడ్డామని అంటున్నారు అధికారులు మాత్రం ఎటువంటి షార్ట్ సర్క్యూట్ జరగలేదు అని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ అనటం మరి కేజీబీవీ పాఠశాలలో వరుస అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తున్నాయని మరో ప్రశ్న తలెత్తుతోంది ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ వరుస అగ్ని ప్రమాదంపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి మళ్లీ పాఠశాలకు పునర్ వైభవం తేవాలని అందరూ కోరుతున్నారు

# అగ్ని ప్రమాద స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోళ్ల

**-అగ్ని ప్రమాద సంఘటనపై ఆరా తీసిన ఎమ్మెల్యే కోళ్ల**

**-విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి జూలై 9:-

శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం అద్దూరివానిపాలెం గ్రామం వద్ద గల కేజీబీవీ పాఠశాలలో మంగళవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో అగ్నిప్రమాద సంభవించిందన్న సమాచారం తెలుసుకున్న శృంగవరపుకోట శాసనసభ్యురాలు పొలాలకు కుమారు హఠావుటిన పాఠశాల వద్దకు చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు 15 రోజుల వ్యవధిలోనే రెండోసారి పాఠశాలలో అగ్నిప్రమాదం సంభవించడం ఆందోళన వ్యక్తం చేశారు మండల జిల్లా అధికారులతో మాట్లాడి పాఠశాలలో వరుసగా జరుగుతున్న అద్దం ప్రమాదాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి ఇటువంటి పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు మండల జిల్లా అధికారులతో మాట్లాడి పాఠశాలలో వరుసగా జరుగుతున్న అద్దం ప్రమాదాలపై క్షేత్రస్థాయిలో విచారణ



జరిపించి ఇటువంటి పునరావృతం కాకుం డా చూడాలని ఆదేశిం చారు ఇలా వరుస ప్రమాదాలు జరిగితే విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకా శం ఉందని ఉపా ధ్యాయులు విద్యార్థు లపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు పాఠశాలకు ఏ సమయంలో ఏ అవసరం వచ్చినా నేరుగా సంప్రదించవచ్చని పాఠశాల సిబ్బందికి తెలిపారు.

# కుప్పంలో రైతులకు ఊరట





కుప్పం, జులై 9(ఎల్లో సింగం):

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో, కుప్పం నియోజకవర్గంలోని టి. చదుమూరు యూనిట్‌కు సంబంధించిన కే.ఎస్.ఎస్. (కేంద్ర సేవా సమితి) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇటీవల ఏనుగు దాడుల వల్ల పంట నష్టం జరిగిన రైతులను ఎమ్మెల్సీ శ్రీకాంత్ పరామర్శించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరపున విడుదల చేసిన నష్టపరిహార చెక్కులను బాధిత రైతులకు స్వయంగా అందజేశారు. రైతులతో మాట్లాడుతూ.. వారి సమస్యలను పరిశీలించిన శ్రీకాంత్, ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, క్లస్టర్ ఇంఛార్జీలు, యూనిట్ ఇంఛార్జీలు, పలువురు ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజలలో విశ్వాసం పెంచేలా ఈ కార్యాచరణ సాగిందని నాయకులు పేర్కొన్నారు.

# తాగునీటి సమస్య ను పరిష్కరించిన చంద్రగిరి ఎమ్మెల్యే



తిరుపతి రూరల్, జూలై 9 (ఎల్లో సింగం):

ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని నారా చంద్రబాబునాయుడు కాలనీలో ఎన్నాళ్లుగానో కొనసాగుతున్న త్రాగునీటి సమస్యకు చెక్ పెడుతూ, నూతన బోరు మోటర్‌ను ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ బోరు ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా సుమారు రూ. 5 లక్షల నిధులు మంజూరయ్యాయి. మంగళవారం జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా హాజరై మోటర్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కాలనీలో త్రాగునీటి సమస్య తీవ్రమవుతున్న నేపథ్యంలో, స్థానిక ప్రజలు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమావేశమై సమస్య పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. అధికారులు చొరవ తీసుకుని తక్కువ కాలంలోనే బోరు ఏర్పాటుచేయడం గమనార్హం. నూతన బోరు ప్రారంభంతో కాలనీలోని వందలాది కుటుంబాలకు త్రాగునీటి అందుబాటు మెరుగైంది. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. “మా కాలనీలో ఎప్పటినుంచో తాగునీటి సమస్య ఉంది. పులివర్తి నాని తక్షణం స్పందించి మా దాహాన్ని తీర్చారు. మా నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు” అంటూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతకు నీరు ఎంత ముఖ్యమో గుర్తించిన ఎమ్మెల్యే చర్యలు, స్థానికంగా ప్రశంసలు పొందుతున్నాయి.

# పవిత్ర సంగమం దగ్గర గోదావరి జలాలకు ఘనంగా జలా హారతి





ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మ లో కలిసిన పట్టిసీమ నుంచి విడుదల చేసిన గోదావరి జలాలకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు గారు విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ ( చిన్ని గారు), కలెక్టర్ లక్ష్మీషా, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తో కలిసి జల హారతి ఇచ్చి పసుపు, కుంకుమతో పాటు చీర, సారెలను సమర్పించడం జరిగింది. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో నదులను అనుసంధానం చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు. వారి దూర దృష్టికి నిదర్శనమే ఫెర్రీ పవిత్ర సంగమం... కృష్ణ గోదావరి నదులను అనుసంధానం చేసిన విజనరీ లీడర్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు... జగన్ పట్టిసీమను వట్టి సీమ చేస్తే, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నదులుకు జలకళ సంతరించేలా చర్యలు చేపట్టారు. గోదావరి కృష్ణా నదుల అనుసంధానం వల్ల కృష్ణా డెల్టా దిగువ బాగాన ప్రజలు, రైతులకు అవసరమైన తాగునీరు కష్టాలు తీరాయి. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజ, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి జంపాల సీతారామయ్య, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవబోయిన వెంకటేశ్వర రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, జి కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకయ్య, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీను, డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాస రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు..

## "ప్రపంచ జనాభా దినోత్సవం" ఏర్పాట్లు పరిశీలన



**గుంటూరు, ఎల్లో సింగం**

ఈ నెల 11 వ తేది తుళ్ళూరు మండలం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో " ప్రపంచ జనాభా దినోత్సవం " సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న నేపధ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి సభా స్థలి ఏర్పాట్లు, బారీ కెటింగ్ , వాహనాల పార్కింగ్ , సీటింగ్ , త్రాగునీరు , పారిశుద్ధ్య పనులు తదితర నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు , సిపిఓ శేషశ్రీ , డిపిఓ నాగసాయి కుమార్ , పీడీ డ్వామా శంకర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , తుళ్ళూరు డిఎస్పీ మురళి కృష్ణ, యంపీడీఓ శిల్ప , తుళ్లూరు మండల తహసిల్దార్ సుజాత తదితర అధికారులు పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్ఛపై దాడి

### ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్‌పై వైసీపీ కార్యకర్తల అమానుష హింస

**చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం:**



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాన్ని న్యూస్ కవరేజ్ చేయడానికి వెళ్లిన ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్పై వైసీపీ కార్యకర్తలు దాడి చేసిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. మీడియా స్వేచ్ఛను నిర్లక్ష్యం చేస్తూ జర్నలిస్టులపై అఘాయిత్యంగా దాడి చేయడం అమానుషం అని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు సతీష్, స్వతంత్ర టీవీ రిపోర్టర్ ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# డోన్ లో విజయవంతంగా భారత్ బంద్







**ఉమ్మడి కర్నూలు జిల్లాడోన్ జులై 09 ఎల్లో సింగం**

కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి కార్మిక ఉద్యోగ రైతు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి :-%జxుఖ% డిమాండ్కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం,జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.శేబారాణి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి.రామాంజ నేయులు,ఎ.వి.భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఎన్.శ్రీకాంత్, ఎల్ఐసి యూనియన్ ప్రధాన కార్యదర్శి దేవన్న,రైతు సంఘం మండల అధ్యక్షులు బి.నాగమద్దయ్య ఎ.ఎన్.ఎం.శ్రీ గౌరీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అఖిల భారత కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయం నుండి రైల్వే గేట్లు పాత బస్టాండ్ మీదుగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వరకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి సిఐటియు పట్టణ అధ్యక్షులు నక్కీ శ్రీకాంత్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తహసిల్దార్ రవికుమార్ గారికి సమస్యలతో కూడిన మెమొరాండం అందజేశారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ హాయంలో పెట్టుబడిదారులకు,కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేసే విధానాలను అనుసరిస్తున్నారని అందులో భాగంగానే బ్రిటిష్ కాలం నాటి నుండి కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తూ యజమానులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లుగా కుదింపు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని,దేశంలో లక్షలాదిమంది కార్మికులుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు నేటి వరకు అమలుకు నోచుకోవడం లేదని, కార్మికులందరికీ కనిస వేతనాలను అమలు చేయాలని,లారీ డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఆశా అంగన్వాడి వివోఏ విఆర్ఏ మున్సిపల్ తదితర కార్మికులను పర్మినెంట్ చేయాలని,దేశంలో పెద్ద ఎత్తున పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించడం కోసం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చెయ్యాలని,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,ఉపాధి హామీ పథకంలో కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలన్నారు ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల గత ప్రభుత్వాలకు పట్టిన గతే పడుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సులోచన సుమలత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య కుల్లయప్ప మోటార్ వర్కర్స్ యూనియన్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు గోపాల్ శ్రీనివాసులు మద్దయ్య మహేష్ నాగరాజు అమకతాడు టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆర్ కె వి రాజు నాగేంద్రుడు ప్రకృతి వ్యవసాయం మోడల్ మేకర్ రామ మద్దయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రంపచోడవరం నియోజకవర్గంలో టీడీపీ సంస్థాగత ఎన్నికలపై సమీక్ష సమావేశం

**- పార్టీ కోసం శ్రమించిన వారికి సముచిత స్థానం కల్పించేందుకు నేతల సూచనలు**

**- జూల్కె 15న అడ్డతీగల, 16న గంగవరం మండలాల్లో అధ్యక్ష ఎన్నికలు**

**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**



రంపచోడవరం, జూల్కె 9(ఎల్లో సింగం):
తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో రంపచోడవరం నియోజకవర్గంలో గౌరవ శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి అధ్యక్షతన సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. రంపచోడవరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశం ప్రారంభంలో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ.. "సంస్థాగత ఎన్నికలు అందరి ఐకమత్యం, సమన్వయం, మరియు పార్టీ విలువలతో కూడిన నిబద్ధతతో జరగాల్సినవిగా" పేర్కొన్నారు. జూల్కె 15న అడ్డతీగల మండలంలో మరియు జూల్కె 16న గంగవరం మండలంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల ఎన్నికలు జరగనున్నాయని వెల్లడిరచారు.

అనంతరం పలువురు ముఖ్య నేతలు మాట్లాడుతూ, "పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు రావాలంటే ఎమ్మెల్యే స్వయంగా చొరవ తీసుకుని వారి వివరాలను పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలి" అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూ రమేష్, వంతల రాజేశ్వరి, జీసీసీ డైరెక్టర్ గొర్లె సునీత, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు మఠం విజయభాస్కర్, ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, 11 మండలాల టీడీపీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు, మహిళా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకి తగిన జీతాలు ఏవి మా పనికి గుర్తింపు ఏది



కుప్పం టౌన్: జూలై 09/
చిత్తూరు జిల్లా కుప్పం ప్రాజెక్ట్ సార్వత్రిక సమ్మె జూలై 9 ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ కనీస వేతనం చెల్లించాలంటూ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తూ గతంలో కూడా 42 రోజులుగా రోడ్లపై ఉన్న అప్పట్లో ఉన్న ముఖ్యమంత్రి నిమ్మకు నిరే త్తినట్టుగా కనీసం రోడ్లపై ఆడవారు ఇలా రోడ్లపై నిరసన చేస్తున్న కనీసం పలకరింపు కూడా లేని రోజులు చూశాం కానీ రోజులు గడుస్తున్న మా తీరు మాత్రం మారడం లేదు పని ఒత్తులు మాత్రం రోజురోజుకీ మితిమీరిపోతున్నాయి వీటిపట్ల టు జి మొబైల్ ఇస్తూ టు జిబి నెట్వర్క్ అందుబాటులో ఉంచుతూ పని ఒత్తిళ్లు ఎక్కువ శాతం అందిస్తూ ఎదురు మాట్లాడిన వారికి అన్ని విధాలుగా భయపెడుతూ పనిచేస్తున్నారు తప్ప మా కష్టానికి తగ్గ ఫలితం లేదు అంటూ విలపిస్తున్న 9 నుండి 4 వరకు పనితీరు పెంపు చేసి మరింత భారం పెంచారు గాని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మా పనికి తగ్గట్టు జీతాలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు

## కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మీడియా సమావేశం




కుప్పం: జూలై 09/(ఎల్లో సింగం)
కుప్పం నియోజకవర్గంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి గురించి వికాస్ మర్మత్ వివరించారుస్వర్ణ కుప్పం విజన్ 2029 కార్యక్రమంలో భాగంగా ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభం, హంద్రీనీవా బ్రాంచ్ కెనాల్ పూర్తి, రోడ్లు నిర్మాణం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పన, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడం, మార్కెట్ యార్డుల అభివృద్ధి, ఇండస్ట్రీస్ తీసుకు వచ్చి యువతకు ఉద్యోగ కల్పన వంటి లక్షాలను పూర్తి చేయడానికి తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియచేశారు

# చిన్నారుల వైద్య సేవల్లో నూతన అధ్యాయం

**- చిత్తూరులో బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపి దగ్గుమళ్ళ**

**-ప్రతి నియోజకవర్గానికి ఒక డి.ఈ.ఐ.సి. కేంద్రం ఏర్పాటు లక్ష్యం**

**- శారీరక, మానసిక ఎదుగుదల లోపాలపై ప్రత్యేక వైద్య సేవలు**

**-అత్యాధునిక పరికరాలు, నిపుణుల సాయం అందుబాటులో**

**-వైకల్యాలపై తొందరగానే గుర్తింపు, ఉచిత చికిత్స కీలకం**



చిత్తూరు, జూల్కె 9(ఎల్లో సింగం):
చిత్తూరు జిల్లా ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలను అందించాలన్న లక్ష్యంతో జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 178.21 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ సభ్యులు డా. దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు. అదే సందర్భంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంకు సంబంధించిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీ డా. దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మాట్లాడుతూ, చిన్నారులలో శారీరక, మానసిక వైకల్యాలను తక్కువ సమయంలో గుర్తించి తగిన చికిత్స అందించడమే ఈ కేంద్రాల లక్ష్యమన్నారు. డిఈఐసి కేంద్రం 4డిఎస్ పుట్టుకలో లోపాలు, అభివృద్ధి లోపాలు, వ్యాధుల ద్వారా వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు ్న వంటి 30 రకాల సమస్యలపై స్క్రీనింగ్ చేసి, ఉచిత వైద్యం అందించనుంది. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, చిన్నారుల ఎదుగుదలపై ప్రభావం చూపే లోపాలను తొలితదశలో గుర్తించి చికిత్స చేయడం ద్వారా భవిష్యత్తులో వారి జీవన నాణ్యత మెరుగవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి డిఈఐసి కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా ఆసుపత్రికి రాకుండా చేసేందుకు, స్థానిక ఆరోగ్య కేంద్రాల ద్వారా కూడా ఈ సేవలు అందించాలన్న యోచనలో ఉన్నామని చెప్పారు. అనంతరం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ, ఈ కేంద్రంలో స్పీచ్ థెరపిస్ట్‌లు, ఈఎన్‌టి నిపుణులు, ఫిజియోథెరపిస్ట్‌లు, క్లినికల్ సైకాలజిస్ట్‌లు, కంటి వైద్య నిపుణులు, దంత నిపుణులు లాంటి నిపుణులు పనిచేస్తారని తెలిపారు. ఇది చిత్తూరు జిల్లాకు ఓ గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక మేయర్ అముద, చైర్‌పర్సన్ కటారి హేమలత, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. సుధారాణి, ఇతర డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేపై ఆర్డీవో కార్యాలయంలో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం



రాజమహేంద్రవరం,
రాజమండ్రి ఆర్డీవో కార్యాలయంలో రీ సర్వే పనుల పురోగతిపై బుధవారం సాయంత్రం డివిజన్ స్థాయి తహశీల్దార్లు, సర్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఆర్. కృష్ణనాయక్, జిల్లా సర్వే శాఖ సహాయ సంచాలకులు బి. లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణ నాయక్, ఏ డి సర్వే లక్ష్మీ నారాయణ లు మాట్లాడుతూ, నవంబర్ చివరి నాటికి ప్రభుత్వ భూములు, గ్రామ సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన రీ సర్వే పనులు పూర్తిచేయాలన్నారు. జూలై నెలాఖరులోగా 16 పైలట్ గ్రామాలకు సంబంధించి 13 నోటిఫికేషన్‌లు జారీ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీసీఎల్‌ఏ కమిషనర్ ప్రతి రోజూ ప్రగతి పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను 100 శాతం పరిష్కరించాలి, జాయింట్ ఎల్‌పీఎమ్(%ల్రూవీ%) అభ్యర్థనల విషయంలో పరిష్కారం కల్పించి, వాటిని ఆన్‌లైన్‌లో అనుసంధానించాలన్నారు. విస్తీర్ణంలో తేడాలు ఉన్న అర్జీలను ప్రాధాన్యతగా పరిగణించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే మోహన్ రావు, డివిజన్ స్థాయి తహశీల్దార్లు, ఆర్‌ఎస్‌డీటీలు (%=ాణు%) పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు నాయుడు కాలనీలో "సుపరిపాలనకు తొలి అడుగు"

**తిరుపతి రూరల్, జూలై 9 (ఎల్లో సింగం):**

తిరుపతి రూరల్ మండలంలోని ఉమ్మడి మంగళం పంచాయతీ పరిధిలోని నారా చంద్రబాబునాయుడు కాలనీలో "సుపరిపాలనకు తొలి అడుగు" కార్యక్రమాన్ని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని శుభారంభం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో నేడు ప్రజల్లోకి అడుగుపెట్టారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కాలనీ మహిళలు సంప్రదాయబద్ధంగా కర్పూర హారతులతో స్వాగతం పలికారు. అనంతరం బాలగంగమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే, అమ్మవారి తీర్థప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత సంవత్సరం కాలంలో తిరుపతి రూరల్ మండలంలో ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "సూపర్ సిక్స్" వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేదలకు ఆశాకిరణంగా నిలుస్తున్న ఈ పథకాల వివరాలను మిన్నకుండ వివరించడమే కాక, ప్రజల నుంచి ప్రశ్నలు స్వీకరించి వాటికి ప్రత్యుత్తరాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు కె. ఈశ్వరయ్య, సురేష్ నాయుడు, రవిచంద్ర, చలపతి, భాస్కర్ రెడ్డి, బాలాజీ ప్రసాద్, నాగ, గోపీనాథ్, మహేశ్వరి, జానకి, అనసూయ, లక్ష్మీ ప్రసన్న, బాలాజీ నాయుడు, రామకృష్ణ, ప్రభాకర్, శశిధర్, అన్వర్, మల్లికార్జున, లోకనాథం, రవి, రామ్మూర్తి, యాదవ్, లక్కిరెడ్డి గోవింద్ రాజు, వేమరు గోపాల్, అల్లా బాషా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



# జగన్ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారు

- ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు
- వ్యవస్థలపై అవగాహన లేకుండా పరామర్శ యాత్రలు
- మామిడి రైతులను ఆదుకున్న సీఎం చంద్రబాబుపై విమర్శలు విడ్డూరం
- ఫోటో జర్నలిస్ట్‌పై దాడిని టీడీపీ నేతల ఖండన

**చిత్తూరు, జూలై 9(ఎల్లో సింగం):**

వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరును తీవ్రంగా విమర్శించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఆయనను ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వ్యక్తిగా అభివర్ణించారు. చిత్తూరులోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎంపీ మాట్లాడుతూ, "ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో అలజడి సృష్టించేందుకే జగన్ పరామర్శ యాత్రలు చేస్తున్నారు" అని విమర్శించారు. మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన సీఎం చంద్రబాబు చర్యలను ప్రశంసిస్తూ, జగన్ చేసిన విమర్శలు విడ్డూరంగా ఉన్నాయని ఎంపీ వ్యాఖ్యానించారు. దాదాపు 80% మామిడి పంట అమ్ముడైపోయింది.




ఎగుమతులపై ప్రభావం ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే స్పందించి ఫ్యాక్టరీ యజములతో చర్చించి రూ. 12 ధరని నిర్ణయించిందని వివరించారు. ఇక ఫోటో జర్నలిస్ట్‌పై జరిగిన దాడిని తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. చట్ట వ్యతిరేకంగా నడుచుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చైర్‌పర్సన్ కఠారి హేమలత, టీడీపీ పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నేతలు సురేంద్ర కుమార్, మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీ సైకిల్ సిద్ధూని అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

- -వినూత్న ఆవిష్కరణను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రివర్యులు
- -రూ. లక్ష ప్రోత్సాహకం అందజేత



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

విజయనగరం జిల్లా, బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల తెర్లాం మండలానికి చెందిన యువకుడు అతి తక్కువ ఖర్చుతో.. బ్యాటరీతో నడిచే సైకిల్ ను రూపొందించిన ఇంటర్మీడియెట్ విద్యార్థి రాజాపు సిద్ధూని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని అతన్ని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. సిద్ధూ ఆవిష్కరించిన సైకిల్ ని స్వయంగా నడిపారు. అటవీ పర్యావరణ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని అతన్ని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. సిద్ధూ ఆవిష్కరించిన సైకిల్ ని స్వయంగా నడిపారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదునుపెట్టాలని ఆకాంక్షిస్తూ రూ. లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్ పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. విజయనగరం జిల్లా, జాడవారి కొత్తవలస గ్రామానికి చెందిన సిద్ధూ సుదూరంలో ఉన్న కాలేజీకి వెళ్లేందుకు స్వయంగా ఒక ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేశాడు. మూడు గంటలు బ్యాటరీ ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగల ఈ సైకిల్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

# నవధాన్యాలతో నేల సారవంతం - ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

నవధాన్యాలు సాగు చేయడం ద్వారా నేల సారవంతం అవుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నా రు. బుధవారం ఎమ్మె ల్యే బేబినాయన రైతులకు సూచనలు చేశారు. తన వ్యవసాయ భూములు వ్యవసాయ అధికారులు సూచనల మేరకు నవధాన్యాలు వేయడం జరిగిందని తెలియజేశారు. పకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాలను సాగు చేయడం వల్ల ఆరోగ్యంవంతమైన పంటను ఉత్పత్తి చేయడంతో పాటు నేలను సారవంతం చేయవచ్చునని అన్నారు. రైతులు చిరు ధాన్యాలతో పాటు పప్పు దినుసులు, నూనె గింజలు, పచ్చి రొట్ట ఎరువులు, సుగంధ ద్రవ్యాలు, ఆకుకూరలు, దుంప జాతులను సాగుచేసి తక్కువ ఖర్చుతో రైతులు పంటలను పండించుకోవచ్చునని ఎమ్మెల్యే బేబినాయన రైతులకు



సూచించారు. ఎమ్మెల్యే బేబినాయన తో పాటు పకృతి వ్యవసాయ ప్రతినిధులు ఉరిటి శంకరరావు, శీరాపు శ్రీరాములు తదితరు లు పాల్గొన్నారు..

# ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి- తహసీల్దార్ ఎం శ్రీను

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి :**

ఓటర్ల జాబితా తయారీలో నిర్దిష్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ ఎం శ్రీను అన్నారు. ఓటర్ల జాబితా పునఃశ్చరణపై బూత్ స్థాయి అధికారులకు బుధవారం బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం శ్రీను మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో ఎన్నికల సంఘం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. ఓటరు కొత్తగా చేరడం, ఓటరు జాబితా నుండి తొలగించడం, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారేటప్పుడు సవరణ చేయడం వంటి ప్రక్రియలు ఓటర్ జాబితా సవరణలో ప్రధానమైన అంశాలన్నారు. ఇందుకు సంబంధించిన ఫారం 6,




ఫారం 7, ఫారం 8 లను సంబంధిత ఓటర్ల నుండి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ దరఖాస్తులను కచ్చితంగా విచారణ చేసి తదుపరి ఓటర్ల జాబితాలో చేర్చుటకు అర్హతలు ఉన్నది లేనిది తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు పునఃశ్చరణ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల సంఘం నుండి ఎప్పటికప్పుడు వచ్చే సూచనలు, ఆదేశాలు పాటించాలని ఆయన చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పురపాలక కమిషన ర్ ఎల్. రామలక్ష్మి, ఎంపీడీవో పి.రవికు మార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ బలివాడ గౌరీశంకర్ పాల్గొన్నారు.

# టిటిడి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం

**-టిటిడి పరిపాలన భవనం వద్ద జరిగిన ధర్నాలో**

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి**




**తిరుపతి జూలై 9/ఎల్లో సింగం**

దేశవ్యాప్తంగా లేబర్ కోడ్ లు రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా నేడు టీటీడీ పరిపాలన భవనం వద్ద కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం కార్మికులతో ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ధర్నా ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు అమలయితే టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు12గంటల పని విధానాన్ని అమలు చేస్తారని అన్నారు ప్రస్తుతం కొనసాగుతున్న మూడు షిఫ్ట పద్ధతిని రద్దుచేసి రెండు షిఫ్ట్ ల పద్ధతిని ప్రవేశపెడతారని పేర్కొన్నారుకార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని తెలిపారు స్విమ్స్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చేసిన పోరాటానికి టీటీడీ స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో సమ్మె విరమించామని టీటీడీ చెప్పిన హామీ ప్రకారం సమస్యలు పరిష్కరించాలన్నారు టీటీడీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి సుబ్రమణ్యం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆదేశాలు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కింద 26 వేలకు జీతాలు పెంచాలన్నారు దర్శన సౌకర్యంతో పాటు లడ్డు కార్డు ఇవ్వాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు కాంటాక్ట్ కార్మికులకు ఉచిత అన్న ప్రసాద క్యాంటీన్ ప్రారంభించాలన్నారు మహిళా కార్మికులు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గది వసతి కల్పించాలన్నారు తిరుమలలో వాటర్ వర్క్స విభాగంలో తొలగించిన 15 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు గతంలో ఆపేసిన లడ్డు వడ మంజూరు చేయాలన్నారు ఎఫ్ఎంఎస్ కార్మికులు ఇచ్చిన సమ్మె నోటీస్ డిమాండ్లపై స్పందించాలని టిటిడి యాజమాన్యాన్ని కోరారు సమస్యలు పరిష్కరించకపోతే దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి బుజ్జి సూపర్వైజర్ యూనియన్ నాయకులు రఘు త్యాగ ఏకాంబరం బాబురావు సుబ్రహ్మణ్యం వర్కర్స్ యూనియన్ నాయకులు సిద్దు ప్రభాకర్ కేశవులు చిరంజీవి దేశయ్య రామకృష్ణ కృష్ణమూర్తి బాబు ప్రకాష్ రెడ్డి రీతా శోభ రాజేశ్వరి రుక్మిణమ్మ అమ్ముల సుజాత సుధారాణి తదితరులు పాల్గొన్నారు టి సుబ్రమణ్యం

# జంఝావతి ద్వారా ఖరీఫ్ లో సాగు నీటి సరఫరా

## వి.కె.ఎం.ఎన్.జె.ఆర్.పి డివిజన్ ఈఈ ఎ.ఢిల్లీశ్వరరావు



**పార్వతీపురం, జూలై 9ఎల్లోసింగం ప్రతినిధి**

వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు జంఝావతి జలాశయం ( వి.కె.ఎం.ఎన్.జె.ఆర్)ద్వారా ఖరీఫ్ లో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈఈ ఎ.ఢిల్లీశ్వర రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల17వ తేదీన ఒక దినపత్రికలో ప్రచురితమైన లక్ష్యం కొండంత.. నీరిచ్చేది గోరంత శీర్షికకు బుధవారం వివరణ ఇచ్చారు. ఈ జలాశయం ద్వారా 5 మండలాల పరిధిలోని 75 గ్రామాలకు చెందిన 24,640 ఎకరాల భూమికి సాగునీటిని సరఫరా చేయవలసి ఉందన్నారు. ఈ ఆయకట్టు ద్వారా పూర్తి స్థాయిలో సరఫరా చేయుటకు 450 క్యూసెక్కుల నీరు అవసరమని, కాని ఒడిషా రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరం కారణంగా రిజర్వాయర్ లో నీటి నిల్వకు వీలు కావడం లేదన్నారు. అందువలన ఒడిషా భూములు ముంపుకు గురికాకుండా 2005-06లో తాత్కాలికంగా రబ్బరు డ్యామును నిర్మించి నీటి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. జంఝావతి ప్యాకేజీ-2 మిగిలిన కాలువ పనులను పూర్తి చేయుటకు రూ.54 కోట్లతో అంచనాలు తయారుచేసి అనుమతి కొరకు పై అధికారులకు పంపినట్లు తెలిపారు. కొమరాడ మండలం దంగభద్ర వద్ద 40 శాతం పూడికతీత పనులు చేశామని, ఉపాధి హామీ పథకం ద్వారా పూడికను కొంత మేరకు తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో నీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# విద్య గొప్ప ఆయుధం అని, విద్యార్థులు చక్కగా చదువుకోవాలి



**గుంటూరు, జూలై 9ఎల్లోసింగం ప్రతినిధి**

ఎస్టీల ఉద్యోగ నియామకాలు మరియు ఎస్టీ విద్యార్థులు , కాలర్స్ అడ్మిషన్స్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తున్నారో లేదో పరిశీలించడానికి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయానికి రావడం జరిగిందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డి.వి.జి.శంకర రావు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ బిల్డింగ్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డి.వి.జి.శంకర రావు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సెక్రెటరీ కే. రామ శేషు , కలసి విద్యాలయ వైస్ ఛాన్సలర్ , ఫ్యాకల్టీ , టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ , స్టూడెంట్స్ , కాలర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు. రోస్టర్ పాయింట్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఎస్టీలు రాజ్యాంగ పరంగా వచ్చిన హక్కులను ఉపయోగించుకోవాలని , మనకు ఎదురైన సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకురావలన్నారు. విద్య గొప్ప ఆయుధం అని , విద్యార్థులు చక్కగా చదువుకోవాలని , ఎన్ని కష్టాలు ఎదురైన మనం ఏమి సాధించగలమో నోరు తెరిచి మాట్లాడాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. సమస్యలు ఏమైనా వుంటే చెప్పవచ్చని , చెప్పలేనివి వ్రాసి ఇవ్వవచ్చని , రాష్ట్ర ఎస్టీ కమిషన్ మీ సమస్యను సమస్యలు ఏమైనా వుంటే చెప్పవచ్చని , చెప్పలేనివి వ్రాసి ఇవ్వవచ్చని , రాష్ట్ర ఎస్టీ కమిషన్ మీ సమస్యను ఏ విధంగా పరిష్కరించాలో ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. యూనివర్శిటీలో రాజ్యంగా నియమాల ప్రకారం పూర్తి స్థాయిలో ఉద్యోగులు పని చేస్తున్నారా , బ్యాక్ లాగ్ ఖాళీలు ఏమైనా వున్నాయా అని యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ను అడిగి తెలుసుకున్నారు. ఎస్టీ లు రాజకీయంగా, ఆర్ధికంగా అభివృద్ధి చెందిన వర్గాలకు చేరువ కావాలంటే వున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. యూనివర్శిటీలో స్కాలర్ షిప్ , హాస్టల్ ఫెసిలిటీ , తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి ముందుగా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ గంగాధర రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మురళి ధర్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మురళి ధర్ రావు లు రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డి.వి.జి.శంకర రావు కు పుష్పగుచ్చాలు అందించి సాదర స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ రత్నశీలమణి , ప్రొ. జి. సింహాచలం , వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవాడలో కార్మికుల సమ్మె

**-సమ్మె సంపూర్ణం**

**-కదం తొక్కిన కార్మిక వర్గం**

**-వేలాది మందితో ప్రదర్శన, బహిరంగ సభ**



**విజయవాడ,**

రాష్ట్ర రాజకీయ రాజధాని విజయవాడలో కార్మికుల సమ్మె విజయవంతమైంది. తమ విధులను బహిష్కరించి సమ్మెలో వేలాదిగా కార్మిక వర్గం పాల్గొన్నారు. రైల్వే, బ్యాంకు, ఎల్ఐసి, వివిధ సంఘటిత, అసంఘటితరంగాల కార్మికులు వేలాదిగా సమ్మెలో పాల్గొన్నారు. విజయవాడ వన్ టౌన్ రథం సెంటర్ నుంచి లోబ్రిడ్జి మీదుగా, ఏలూరు రోడ్డు మీదుగా, లెనిన్ సెంటర్ కు ప్రదర్శనగా చేరుకున్నారు. ప్రదర్శనలో నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, 10 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, నూతన వ్యవసాయం మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్మిక, కర్షక ఐక్యత వర్ధిల్లాలంటూ పెద్దపెట్టున నినదించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం లెనిన్ సెంటర్లో జరిగిన భారీ బహిరంగ సభలో కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర నాయకత్వం మాట్లాడారు. ఈ సమ్మె కేవలం కొసమెరుపు మాత్రమేనన్నారు. రానున్న రోజుల్లో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున యుద్ధం చేయాల్సి ఉందన్నారు. లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు, కార్మిక చట్టాలు అమలయ్యే వరకు పోరాటం ఆగేది లేదన్నారు. బడా కార్పొరేట్ కంపెనీల కోసం వారికి అనుకూల చట్టాలను రూపొందిస్తున్నారని, కంపెనీల దోపిడీకి ద్వారాలు బార్లా తెరిచారని విమర్శించారు. కార్మికుల, కర్షకుల సంక్షేమం, అభివృద్ధిని గాలికి వదిలేసారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని దుయ్యబెట్టారు. ప్రభుత్వాలు ఉన్నది ప్రజల పాలన కోసమా? కంపెనీల శ్రేయస్సు కోసమా! అని ప్రశ్నించారు. పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయని ప్రశ్నించారు. పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయని ప్రశ్నించారు. విశాల పేద ప్రజానీకాన్ని కూడగట్టుకొని సంఘటిత ఐక్య పోరాటాలు చేయటమే పరిష్కార మార్గమని నాయకులు వెల్లడించారు. రాబోయే రోజుల్లో సమరశీల ఉద్యమాల కోసం అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఎటువంటి ప్రాణత్యాగాలకైనా సిద్ధపడాలని కార్మిక వర్గాన్ని కోరారు. ఈ బహిరంగ సభలో మాజీ మంత్రి, రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభనాధేశ్వరరావు, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రాంపల్లి రవీంద్రనాథ్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు పి ప్రసాద్, ఏఐయుటియుసి కే సుధీర్, ఏఐఎఫ్ టియు(న్యూ) జాస్తి కిషోర్ బాబు, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ, ఏఐసీసీటుయు రాష్ట్ర నాయకులు ఉదయ్ కిరణ్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు, వైయస్సార్ టియు రాష్ట్ర అధ్యక్షులు కోనేరు గౌతంరెడ్డి, బ్యాంకు అసోసియేషన్ నాయకులు అజయ్, హెచ్ఎంఎస్ నాయకులు త్రినాథ్, జర్నలిస్ట్ నాయకులు ఎస్ వెంకటరావు, రైతు సంఘం నాయకులు వై కేశవరావు, యం.వెంకటరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ బహిరంగ సభకు ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కే దుర్గారావు అధ్యక్షులుగా వహించారు. ఈ వేలాది మంది భారీ ప్రదర్శనకు అన్ని రంగాల కార్మిక సంఘాల అనుబంధ యూనియన్లు, రైతు, కూలీ, కౌలు రైతు, ముఠా, ఆశ, అంగన్వాడీ, బ్యాంక్, ఇన్సూరెన్స్, రైల్వే, స్కీమ్ వర్క్స పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన్ టౌన్, మార్కెట్ సెంటర్, రైల్వే లో బిడ్జ్, బస్టాండ్, ఏలూరు రోడ్, లెనిన్ సెంటర్లో ట్రాఫిక్ అంతరాయం జరిగింది. పోలీసులు వాహనాల్ని ట్రాఫిక్ ని పక్కకు మళ్ళించారు. ఈ సమ్మె కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలగాలని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేశాయి. నగర పోలీస్ అధికారులు ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు నిర్వహించారు.

# "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

## -మీా బొండా ఉమ



**విజయవాడ, జులై 09 ఎల్లో సింగం**

సెంట్రల్ నియోజకవర్గం లోని 26వ డివిజన్ చుట్టుగుంట ముత్యాలమ్మ తల్లి దేవస్థానం రోడ్ నుండి %చీణూ% కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనలో %-% తొలి అడుగు" అవగాహన సదస్సు కార్యక్రమాన్ని బుధవారం దిగ్విజయంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా:-ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రజలకు %చీణూ% కూటమి ప్రభుత్వ ఏడాది పాలన గురించి ప్రజలకు పథకాలు అమలుపై ముద్రించిన కరపత్రాలను అందజేసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వారి సమస్యలపై సమాచారాన్ని అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని, స్థానిక నేతలతో పాటు అధికారులు వాటిని వెంటనే పరిష్కరిస్తున్నారని, తాను %మీాూ% అయిన తర్వాత నియోజకవర్గంలో రూ.240 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టికొన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచామని%ౌ%ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నాం అని, " తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి బిడ్డకు 13000 జమ చేశామని, ప్రతి మహిళకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నట్టు%ౌ% ఎన్నికల సమయంలో తాము ఇంటింటికి తిరుగుతున్నప్పుడు ప్రజల నుండి లభించిన ఆదరణ నేడు సంవత్సరం తర్వాత తిరిగి అపూర్వ ఆదరణ తమకు లభిస్తుందని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన హామీలు నేడు వాటిని నెరవేర్చి తిరిగి నియోజకవర్గంలోని డివిజన్ లలో పర్యటిస్తున్న తమకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం పార్టీ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, డివిజన్ అధ్యక్షులు తోట పాండురంగారావు, వల్లభనేని సతీష్, విజయ్ కృష్ణ సూపర్ బజార్ డైరెక్టర్ ప్రకాష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి కారంపూడి సత్య, భూతి ఇంచార్జ్ లావణ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0

**-రాష్ట్ర వ్యాప్తంగా హాజరు కానున్న 2 కోట్ల మంది విద్యార్థులు-తల్లితండ్రులు- ఉపాధ్యాయులు**

**-సరికొత్త రికార్డు దిశగా ఈ సమావేశం**

**-పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరు కానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్**

**అమరావతి, జులై 09 ఎల్లో సింగం**

ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఒకే రోజున 2 కోట్ల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వం నిర్వహించనుంది. విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు%ౌ%ఇలా అందరినీ ఒక చోటుకు ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో కార్యక్రమం. రేపు పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడనున్నారు.

**61 వేల విద్యాసంస్థలు%ౌ%2 కోట్లమంది భాగస్వాములు**

రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో మెగా పీటీఎం 2.0ను ఒక ఉత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 74,96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు, 1,49,92,456 మంది తల్లిదండ్రులు, దాతలు ఈ వేడుకలో పాల్గొనున్నారు. మొత్తంగా 2.28 కోట్ల మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం సరికొత్త రికార్డు సృష్టించనుంది. ఇక ప్రతీ ఏడాది తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశాన్ని పీటీఎం పేరిట ప్రభుత్వం నిర్వహించనుంది. కార్పొరేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన ఈ పేరెంట్ టీచర్ మీటింగ్స్ ను ప్రభుత్వ అధీనంలో నడిచే పాఠశాలలో నిర్వహించాలని మంత్రి నారా లోకేష్ సంకల్పించారు. ఈ మేరకు వరుసగా రెండో ఏడాది కూడా పండుగ వాతావరణంలో విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర భాగస్వాములతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

**తల్లిదండ్రులకు పురోగతి కార్డుల అందజేత**

తమ పిల్లలు చదువులో ఎంత పురోగతి సాధిస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది, సామాజిక సమస్యలపై అవగాహన చేసుకుంటున్నారా అనే అంశాలపై తల్లిదండ్రులు నేరుగా తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది. అంతేకాదు%ౌ%విద్యార్థుల చదువులకు సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించనుంది. తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలను, సూచనలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వంతో పంచుకోవచ్చు. పాఠశాల విద్యలో పనితీరు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై చర్చించుకునే సదావకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది.

## అన్న క్యాంటీన్‌లో తిన్న కలెక్టర్



**పార్వతీపురంజులై 09 ఎల్లో సింగం**

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ బుధవారం అన్నా క్యాంటీన్‌లో భోజనం చేశారు. భోజనం కోసం వచ్చిన సామాన్య ప్రజలతో పాటు నిలుచుని, జేబులో నుండి ఐదు రూపాయలు చెల్లించి క్యాంటీన్‌లో భోజనం అందుకున్నారు. ఆహార నాణ్యత, అన్నా క్యాంటీన్ లోపల, బయట, చుట్టుపక్కల పారిశుధ్యం తనిఖీ చేయాలనుకున్న జిల్లా కలెక్టర్, ఆకస్మికంగా క్యాంటీన్‌కు వెళ్ళారు. భోజనంకు వచ్చిన వారితో పాటు ఆహారం తింటూ అన్నా కాంటీన్ లో ఆహార నాణ్యత తదితర విషయాలు అడిగి ఆకస్మికంగా క్యాంటీన్‌కు వెళ్ళారు. భోజనంకు వచ్చిన వారితో పాటు ఆహారం తింటూ అన్నా కాంటీన్ లో ఆహార నాణ్యత తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. వారి స్పందనను కోరారు. అన్నా క్యాంటీన్ నాణ్యత, నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి పరిచారు. ఎవరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం రోజుకు దాదాపు రూ.90 ఖర్చు చేసి, వారికి రూ.15 కనీస ఖర్చుతో అందిస్తున్నదన్నారు. ప్రజలు అన్నా కాంటీన్ లో ఆహారాన్ని తీసుకోవాలని, ఆకలితో ఉండకూడదని కోరారు. క్యాంటీన్‌లో ఏవైనా లోపాలు ఉంటే తెలియజేయాలని, వాటిని వెంటనే సరిచేస్తామని అన్నారు.

# కార్మికులు పని దినాలపై ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న ఆరోపణలు ఆ వాస్తవం

**-కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి కుటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-ఫ్యాక్టరీల చట్ట సవరణలపై అసత్య ప్రచారాలను ఖండించిన కార్మిక శాఖమంత్రి వాసం శెట్టి సుభాష్**

**అమరావతి, జులై 09 ఎల్లో సింగం**

ఫ్యాక్టరీల చట్టంలోని సెక్షన్ 54, 55, 56, 59, 64 మరియు 65లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణలపై ప్రచారమవుతున్న "కార్మికులపై సవరణ కత్తి" వంటి వార్తలు పూర్తిగా అవాస్తవమైనవని, తప్పుదోవ పట్టించేలా ఉన్నవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ ఖండించారు. మంత్రి స్పష్టంగా పేర్కొన్న దాన్ని ఆనుసరిస్తే, ఈ సవరణల ద్వారా ఫ్యాక్టరీల నిర్వహణ సౌలభ్యం పెరగడమే కాకుండా, కార్మికుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, ఆదాయ భద్రత కూడా మరింత మంత్రి స్పష్టంగా పేర్కొన్న దాన్ని ఆనుసరిస్తే, ఈ సవరణల ద్వారా ఫ్యాక్టరీల నిర్వహణ సౌలభ్యం పెరగడమే కాకుండా, కార్మికుల హక్కులు, ఆరోగ్యం, భద్రత, ఆదాయ భద్రత కూడా మరింతమెరుగవుతాయని తెలిపారు. వారానికి 48 గంటల గరిష్ఠ పని పరిమితి, అదనపు సమయం సహా 60 గంటల పరిమితి యధాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ప్రధాన ప్రతిపాదిత మార్పులు:**

రోజువారీ గరిష్ట పని గంటలు 9 నుంచి 10కి (వారానికి 48 గంటలు యథాతథం)

విశ్రాంతి విరామం: 6 గంటల తర్వాత 30 నిమిషాలు

స్ప్రెడ్ ఓవర్: 10.5 గంటల నుంచి 12 గంటలకు పెంపు.ఓవర్టైమ్ పరిమితి: త్రైమాసికానికి 50/75 గంటల నుండి 144 గంటలకు పెంపు (రెట్టింపు వేతనం వర్తించును)ఈ మార్పులు కార్మికుల ఆదాయంలో వృద్ధి, పని జీవితం సమతుల్యత, మరింత విశ్రాంతి దినాల అవకాశాలు వంటి ప్రయోజనాలు కలిగిస్తాయని మంత్రి వివరించారు. ఇవి పెట్టుబడిదారులకు అనుకూలంగా



ఉండేలా ఉన్నప్పటికీ, ఏ దశలోనూ కార్మికుల హక్కులనుహరించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం, కార్మికుల పక్షాన కూటమి ప్రభుత్వం ఎప్పుడు కట్టుబట్టి ఉందని, కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇ యస్ ఐ వైద్యశాల ల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నాం, ఇప్పటికే రాష్ట్రము లో అనేక ప్రాంతాల్లో ఇ యస్ ఐ హాస్పిటల్స్ కట్టించాం అన్నారు.మహిళలకు భద్రత విష్యం లో పనిచేసే ప్రాంతం నుంచి ట్రాన్స్పోర్ట్ ద్వారా సురక్షితంగా గమ్యస్తనాలకు చేర వేసే విధంగా యాజమాన్యద్వారాప్రభుత్వంచర్యలుచేపడుతుంది.కార్మికుల పిల్లలకు%ూ%4 ద్వారా ఉన్నత విద్యకు తొర్పాటు ని అందిచటం జరుగుతుంది అని మంత్రి అన్నారు.ప్రభుత్వం ఎప్పుడు కట్టుబట్టి ఉందని, కార్మికులకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇ యస్ ఐ వైద్యశాల ల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నాం, ఇప్పటికే రాష్ట్రము లో అనేక ప్రాంతాల్లో ఇ యస్ ఐ హాస్పిటల్స్ కట్టించాం అన్నారు.ట్రాన్స్పోర్ట్ ద్వారా సురక్షితంగా గమ్యస్తనాలకు చేర వేసే విధంగా యాజమాన్యద్వారా ప్రభుత్వం చర్యలుచేపడుతుంది.కార్మికుల పిల్లలకు%ూ%4 ద్వారా సురక్షితంగా గమ్యస్తనాలకు చేర వేసే విధంగా యాజమాన్యద్వారా ప్రభుత్వం చర్యలుచేపడుతుంది. కార్మికుల పిల్లలకు%ూ%4 ద్వారా ఉన్నత విద్యకు తొర్పాటు ని అందిచటం జరుగుతుంది అని మంత్రి అన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in